## సాగర్‌లో పర్యాటక శోభ


2లో


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 309 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- ఆదివారం 03 నవంబర్ 2024


## మరో 3 రోజులూ జోరు వానలు


2లో



- 11 నెలల్లోనే సంక్షమం, అభివృద్ధి పరుగులు
- 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం
- 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు
- బిఆర్ఎస్ దుషపరిపాలనకు చరమగీతం పాడాం
- పేదలకు ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచాం
- ప్రధాని మోడీ విమర్శలకు ఎక్స్ వేదికగా రేవంత్ ఘాటు సమాధానం

**హైదరాబాద్,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చామని.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన వివరాలు 2లో

# బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు..
# మా రాష్ట్రంలో వెలుగులు

## అద్భుతమైన స్కీములకు
# స్కాములుగా ముద్ర

- తెల్లారితే బూట్ల చప్పళ్లతో తెల్లారుతున్న తెలంగాణ
- ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** కేసీఆఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారంరం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపద లోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే వివరాలు 2లో

## 25 నుంచి పార్లమెంట్
# సమావేశాలు

కీలక బిల్లులకు ఆమోదించే అవకాశం



**న్యూఢిల్లీ,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ శీతా కాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై ఈ శీతాకాల సమావేశాల్లో కీలకంగా చర్చించనున్నారు. వక్ఫ సవరణ బిల్లు 2024కు కూడా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ సవరణ బిల్లు.. ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రెండు వివరాలు 2లో

## ఆనాడు బిఆర్ఎస్ కూడా
# మూసీ ప్రణాళిక చేసింది

- ఇప్పుడేమో కాదని వదిస్తోంది: అసదుద్దీన్ ఓవైసీ



**హైదరాబాద్,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** మూసీ ప్రక్షాళన కోసం ఆనాడు బిఆర్ఎస్ ప్రణాళికలు చేసి ఇవాళ్ల మాటమార్చి మాట్లాడడం దారుణమని, భారాస నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శనివారం ఆయన మిడియాతో మాట్లాడారు. 'మూసీ ప్రక్షాళన కోసం భారాస ప్రణాళికలు చేయలేదా? ఆ ప్రణాళిక వద్దని నేను చెప్పలేదా? అప్పటి విషయాలన్నీ ఇప్పుడు బయటపెట్టాలా? నేను నోరు విప్పితే భారాస వాళ్లు ఇబ్బంది పడతారని అన్నారు. ఇళ్లు కదల్చకుండా మూసీ ప్రక్షాళన చేస్తే స్వాగతిస్తాం. భారాస విధానాలు స్థిరంగా ఉండాలి. ఆ పార్టీకి జీహెచ్ఎంసీలో ఎక్కువ సీట్లు మా చలవే. వివరాలు 2లో

## డిసెంబర్‌లో
# తెలంగాణ సర్పంచ్ ఎన్నికలు




**హైదరాబాద్,నవంబర్ 2(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో త్వరలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయి. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2024 డిసెంబర్ నెలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడానికి ము హూర్తం పెట్టేశారు. ఈ విషయాన్ని మంత్రి పొంగులేటి తెలిపారు. 2025 జనవరి కల్లా కొత్త సర్పంచ్‌లు ఆయా గ్రామాలకు వస్తారని మీడియా చిట్ చాట్ లో ఆయన వెల్లడించారు. సర్పంచ్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసుకున్నారు.

# దేశవ్యాప్తంగా కులగణన
# జరగాల్సిందే...

- కాంగ్రెస్ దీనికి కట్టుబడి ఉంది
- కులగణనపై సలహాలు, సూచనలు తీసుకుంటం
- సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్
- కులగణన కారక్రమం కోసం 5న రాహుల్ రాక
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్



**హైదరాబాద్,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నది తమ పార్టీ నిర్ణయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. నవంబర్ 5న బోయినపల్లిలోని మహాత్మా గాంధీ ఐడియాలాజీ సెంటర్‌లో కులగణనపై సలహాలు, సూచనల కోసం నిర్వహించే కార్యక్రమంలో కాంగ్రెస్?అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ ఖర్గే పాల్గొంటారని పేర్కొన్నారు. కులగణన పక్రియకు సంబంధించిన వివరాలు తెలుసుకుంటారని చెప్పారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల నమ్మకానికి అనుగుణంగా మేం ప్రజా పాలన అందిస్తున్నం. బీజేపీలో మహేశ్వర్ రెడ్డికి గౌరవం లేదు. ఆయనకు అక్కడ కనీసం సీటు కూడా లేదు. కిషన్ రెడ్డికి, మహేశ్వర్ రెడ్డికి పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటుందని అంటారు. పక్క పార్టీల గురించి మేం మాట్లాడం. కాంగ్రెస్‌లో ఉన్న ప్రజాస్వామ్యం.. స్వేచ్ఛ వేరే పార్టీలో ఉండదు. ప్రధాని మోదీ ఇస్తానన్న సంక్షేమ పథకాలు.. ఉద్యోగాలు ఏవి..? సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్. పీసీసీ తరుపున అన్ని పార్టీలను పిలిచి ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించి సలహాలు తీసుకుంటాం. కుల గణన సర్వే ఎక్కడ బ్రేక్ లేకుండా జరగాలి అనేదే ప్రభుత్వం ఆలోచన. కేసీఆర్ కి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదఅని ప్రశ్నించారు.

## హైకోర్టు ఉత్తర్వుల మేరకే
# కులగణన

కులగణనతో బీసీల్లో పెనుమార్పులు
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి


2లో

## ధాన్యం కొనుగోలు
# కేంద్రాలు ఏవీ...?

- సన్నవడ్లకే బోనస్ ఇస్తామనడం సరికాదు
- బీజేపీ నేత యెండల లక్ష్మీ నారాయణ


2లో

## కుల గణనతో బలహీన వర్గాలకు న్యాయం: భువనగిరి ఎంపీ చామల



**యాదాద్రి భువనగిరి జిల్లా,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగనణ, ఇంటింటి కుటుంబ సర్వే పై యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి. అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి విస్తృత స్థాయి సమావేశం ఆలేరులో జరిగింది. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, MLC తీన్మార్ మల్లన్న , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల మహాధర్నా

**హైదరాబాద్,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మంగళవారం రోజున జరగబోయే ఆటో డ్రైవర్ల మహాధర్నా కార్యక్రమాన్నితెలంగాణ ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టిన చలో మహా ధర్నాను జరిపి తీరుతామని రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ స్పష్టం చేసింది. ధర్నాకు ఆటంకం కలిగించడానికి సర్కార్ ఎన్ని కుట్రలు చేసినా వెనుకడుగు వేయకుండా డ్రైవర్ లు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చింది. ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలకు కాంగ్రెస్ పార్టీయే కారణమని జేఏస్సి తెలిపింది. ఫ్రీ బస్సు పథకానికి మేము వ్యతిరేకులము అయితే కాదు గాని ఈ పథకానికి ఎటువంటి ఆంక్షలు నియమ నిబంధనలు అమలు చేయకుండా ఆటోని జీవనాధారంగా ఎంచుకొని బ్రతుకు బండి కొనసాగిస్తున్నటు వంటి ఆటో డ్రైవర్ల జీవితాలు ఫ్రీ బస్సు పథకం శాపంలా మారిందని కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చి చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలకు న్యాయం చేసే కార్యాచరణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో ఉన్న అన్ని వాహన సంఘాలతో కలిపి మహాధర్నా విజయవంతం చేస్తామని వారు తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలలో బాలుడు అనుమానాస్పద మృతి

**సంగారెడ్డి,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** జహీరాబాద్‌లోని ప్రైవేట్ పాఠశాలలో ఓ బాలుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పాఠశాల వసతి గృహంలో బాలుడి (12) మృతదేహాన్ని గుర్తించారు. అతడి తల, పెదవులు, కనుబొమ్మలపై గాయాలున్నాయి. హాస్టల్‌లోని మంచంపై నుంచి పడి మృతి చెందాడని పాఠశాల యాజమాన్యం చెబుతోంది. జహీరాబాద్ ఏరియా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థి మృతిపై తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనల్లో విద్యార్థి సంఘాలు కూడా పాల్గొన్నాయి.

## స్కూల్‌పై తెగిపడ్డ హైటెన్షన్ వైర్లు

**- ఆందోళనకు దిగిన స్థానికులు**

**హైదరాబాద్,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఖైరతాబాద్‌లోని శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఎల్లారెడ్డిగూడెంలో హై టెన్షన్ కరెంటు వైర్లు ప్రభుత్వ స్కూల్‌పై తెగిపడ్డాయి. వైర్లు పడిన స్థలంలో విద్యార్థులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో జనవాసాల మధ్య నుంచి 34 కెవి హై టెన్షన్ లైన్ తొలగించాలని స్థానికులు ధర్నాకు దిగారు. శ్రీనగర్ కాలనీ సబ్ స్టేషన్ ముందు స్థానికులు ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. సోమాజిగూడ కాంగ్రెస్ కార్పొరేటర్ స్థానికులతో కలిసి ఆందోళనకు దిగారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని మహిళ మృతి

**హైదరాబాద్,నవంబర్ 2(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరంలో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం చెందింది. తార్నాకలో ఆర్టీసీ బస్సు మహిళను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం ఈ ప్రమాదానికి కారణమైన కుషాయిగూడ డిపో ఆర్టీసీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్ మార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

## 25 నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి. 'వన్ నేషన్ –వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలెవల్ కమిటీ సిఫార్సు చేసింది. కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని 15 విపక్ష పార్టీలు ఇప్పటికే హెచ్చరించాయి.దేశంలోని ఓటర్లు అందరూ లోక్ సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకేసారి ఓటు హక్కును వినియోగించు కోవడం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఒకే సమయంలో కాకపోయినా... ఒకే ఏడాదిలో ప్రజలు ఓటేస్తారు.

# బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు..మా రాష్ట్రంలో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది. గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్‌లు జరిగాయి. 42,90,246 మంది లబ్ధిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ, జఎ స్పోర్ట్స్ యూనివర్శిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్‌ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం' అని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

## అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

(మొదటి పేజీ తరువాయి)

పశుసంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడించారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో కళ్లెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆనాడు బిఆర్ఎస్ కూడా మూసీ ప్రణాళిక చేసింది

(మొదటి పేజీ తరువాయి)

ఎంఐఎం మద్దతుతోనే ఎక్కువ సీట్లు వచ్చాయి. 24 మందిని మార్చి ఉంటే భారాస మళ్లీ గెలిచేది. అప్పట్లో ఆ పార్టీ నేతలకు అహంకారం ఉండేది. ఎక్కువ మంది సంతానం ఉండాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. అదే విషయాన్ని నేను చెప్పి ఉంటే రాద్ధాంతం చేసేవారు. దక్షిణ భారత్‌లో జననాల రేటు తక్కువగా ఉందని చంద్రబాబు గుర్తించారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి నష్టం. అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. బాగా పనిచేసిన రాష్ట్రాలను ప్రోత్సహించకుండా శిక్షిస్తే ఏం లాభమని అసదుద్దీన్ ప్రశ్నించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏవీ...?

- **సన్నవడ్లకే బోనస్ ఇస్తామనడం సరికాదు**
- **బీజేపీ నేత యెండల లక్ష్మీ నారాయణ**



**హైదరాబాద్,నవంబర్ 2(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అధికారంలోకి రాకముందు వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి.. ఇప్పుడు అధికారంలోకి వచ్చినాక కేవలం సన్నవడ్లకే బోనస్ ఇస్తామంటోందని బీజేపీ నేత యెండల లక్ష్మీ నారాయణ అన్నారు. నాంపల్లిలోని బీజేపీ ఆఫీస్ లో మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. మిల్లర్స్ బ్యాంక్ గ్యారెంటీలతో కొనుగోలు చేపిస్తామన్నారు. ఆ పక్రియ జరగాలి అంటే నెల రోజులు పడుతుంది. అప్పటి లోపు రైతులు ఎంతోకొంతకు అమ్ముకుంటారు. కాంగ్రెస్ నేతలు ఎప్పుడు ఎదో అంశంతో సమస్యలు పక్కదారి పట్టిస్తున్నారు. ఇప్పుడు మూసిలో భారీ గాంధీ విగ్రహం పెడుతాం అంటున్నారు.పెడితే పెట్టారు కానీ .. రైతులు మాత్రం మావడ్లు కొనుగోలు చేయండి అంటున్నారు' అని లక్ష్మీ నారాయణ అన్నారు. ఇక పార్టీ రాజ్యాంగం ప్రకారం ఎన్నికల నిర్వహణ పక్రియ ఉంటదని యెండల లక్ష్మీ నారాయణ తెలిపారు. ఈ నెల 7వ తేదీన సంస్థాగత ఎన్నికల నిర్వహణపై వర్క్ షాప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు హాజరవుతారని వివరించారు. సంస్థాగత ఎన్నికలు కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ బీజేపీ అని చెప్పారు. పోలింగ్ బూత్ నుండి మొదలు పెట్టి మండల, జిల్లా, రాష్ట్ర ఆతరువాత జాతీయ స్థాయి వరకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని, బీజేపీ జాతీయ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా లక్ష్మణ్ ఉన్నారని వెల్లడించారు. సంస్థాగతంగా 33 జిల్లాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల అధికారులను నియమించామని వివరించారు. ఈనెల 8 , 10 వ తేదీల్లో జిల్లా వర్క్‌షాప్ లు, 11 నుండి 14 వరకు మండల ఎన్నికల వర్క్‌షాప్ లు ఉంటాయన్నారు.

## హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన

- **కులగణనతో బీసీల్లో పెనుమార్పులు**
- **మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



**కరీంనగర్,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** కులగణనతో బీసీల్లో పెనుమార్పులు రాబోతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ, హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన చేస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థలు, ఇతర రంగాల రిజర్వేషన్లపై ఆలోచన చేస్తున్నామని, డిసెంబర్?లో సర్వే నివేదికను ప్రభుత్వం ముందు ఉంచుతామని తెలిపారు. కులగణనపై ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. బీసీ కమిషన్ ఏర్పాటును హైకోర్టు తప్పుబట్టలేదని.. డెడికేషన్ కమిటీ వేయాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సకల జనుల సర్వేను చేపట్టి కనీసం రిపోర్టును కూడా బయటపెట్టలేదని ఎద్దేవా చేశారు.హైకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలో కులగణన జరుగుతోందని స్పష్టం చేశారు. సర్వే విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు, అయోమయం అక్కర్లేదని అన్నారు. అందరూ సర్వేకు సహకరించాలని పొన్నం పిలుపునిచ్చారు.

## మరో 3 రోజులూ జోరు వానలు



**హైదరాబాద్, నవంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. బంగాళాఖాతంలో మరో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో.. తెలుగు రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన విషయం తెలిసిందే. కాగా.. ఇప్పుడు మరో కీలక హెచ్చరిక చేసింది ఐఎండీ. తెలంగాణలో మరో రెండు, మూడు రోజులు వానలు కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని అంచనా వేసింది.

## సాగర్‌లో పర్యాటక శోభ

- **శ్రీశైలం వరకు లాంచీ ప్రారంభం**

**నాగార్జునసాగర్,నవంబర్ 2(పీసీడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ప్రకృతి పర్యాటకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు అద్భుత బోటు ప్రయాణాన్ని కార్తీక మాసం తొలిరోజు శనివారం పర్యాటకశాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్లాన్ చేస్తున్నప్పటికీ నాగార్జునసాగర్ డ్యాం లో సరైన మట్టంలో నీటి లభ్యత లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో విస్తృతస్థాయిలో వర్షాలు పడడం వల్ల కృష్ణానది తీరం వెంట, అటు శ్రీశైలం నుండి ఇటు నాగార్జునసాగర్ డ్యాం వరకు గరిష్ట మట్టంలో నీటి లభ్యత ఉండటం వల్ల రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నాగార్జునసాగర్ నుండి శ్రీశైలం వరకు ఈ బోట్ ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ లాంచ్ ప్రయాణానికి మొట్టమొదటి రోజున తెలంగాణ రాష్ట్రం తో పాటు పరిసర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు వచ్చారు. నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించేలా లాంచీ ప్రయాణానికి పర్యాటక శాఖ శ్రీకారం చుట్టింది. మరొక మార్గంలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా పర్యాటకాభివృద్ధి సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు ప్రారంభించారు. అక్కణ్నుంచి శ్రీశైలం వరకు 120 కిలోమీటర్ల మేర 7 గంటలపాటు ఈ ప్రయాణం ఉంటుంది. లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600గా టికెట్ ధరలు నిర్ణయించారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు, ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడపనున్నట్లు పర్యాటకాభివృద్ధి సంస్థ తెలిపింది. శ్రీశైలంలో రూమ్, ట్రాన్స్ పోర్ట్ వంటికి ఎవరికి వారే భరించాల్సి ఉంటుంది.



# బీసీ కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాలి

**● 6 నుండి చేపట్టే బీసీ కులగణనకు బీసీలు పూర్తిగా సహకరించాలి ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్**



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీసీ కులగణన గూర్చి ప్రజల అభిప్రాయ సేకరణ నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా ఈ రోజు హన్మకొండ కలెక్టరేట్ భవనమునకు వచ్చిన రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ జి. నిరంజన్ మరియు ఇతర సభ్యులకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్ వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీల పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గారు బీసీల సమస్యల పైన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతూనే ఉన్నది. దేశవ్యాప్తంగా అనేక బీసీ సంఘాలు బీసీ కులగణన చేపట్టి వారి జనాభా ప్రకారం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలో సమాన వాట కల్పించాలని అనేక సంవత్సరాలు గా బీసీ సంఘాలు ఉద్యమాలు చేస్తున్న కేంద్రంలో అధికారం లో ఉన్న ఏ రాజకీయ పార్టీ కూడా బీసీల విన్నపాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిస్తే బీసీల కులగణన చేపట్టి స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో స్వయంగా ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బీసీ కులగణన కోసం జి.వో నెంబర్ 18 ఇచ్చి 3 నెలలో బీసీ కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలో 42% రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించడము పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే బీసీ కమిషన్ కు వినతి పత్రం ద్వారా, త్వరగా కుల గణన పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు ఇవ్వాలని, చట్టసభల్లో 50% రిజర్వేషన్లు ఇవ్వాలని, రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు 50% నిధులు ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నుండి బీసీలను మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆరగంటి నాగరాజ్, బీసీ నాయకులు తాళ్లపెల్లి సురేష్, డ్యాగాల శ్రీనివాస్ మాధం పద్మజాదేవి, మాదిశెట్టి అరుంధతి, తమ్మేలా శోభరాణి, చిప్ప వెంకటేశ్వర్లు, అనుమాండ్ల విద్యాసాగర్, పంజాల మధు, కాశెట్టి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ ఇవ్వాలి

**● 6 నుండి చేపట్టే బీసీ కులగణనకు బీసీ సంఘం పూర్తి మద్దతూ.. ● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్**

**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ కులగణన గూర్చి ప్రజల అభిప్రాయ సేకరణ నిమిత్తం జిల్లా హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమటి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాములో హన్మకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్ వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీల పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ బీసీల సమస్యల పైన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతూనే ఉన్నది. దేశవ్యాప్తంగా అనేక బీసీ సంఘాలు బీసీ కులగణన చేపట్టి వారి జనాభా ప్రకారం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలో సమాన వాట కల్పించాలని అనేక సంవత్సరాలుగా బీసీ సంఘాలు ఉద్యమాలు చేస్తున్న కేంద్రంలో అధికారం లో ఉన్న ఏ రాజకీయ పార్టీ కూడా బీసీల విన్నపాన్ని పట్టించుకోవడం లేదని అన్నారు. గత సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గెలిస్తే బీసీల కులగణన చేపట్టి స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో స్వయంగా ఏఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కులగణన కోసం జి.వో నెంబర్ 18 ఇచ్చి 3 నెలలో బీసీ కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలో 42% రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించడము పట్ల ఈ రాష్ట్ర ప్రభుత్వనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి కి వినతి పత్రం ద్వారా, త్వరగా కుల గణన పూర్తి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు ఇవ్వాలని, చట్టసభల్లో 50% రిజర్వేషన్లు ఇవ్వాలని,



రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు 50% నిధులు ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నుండి బీసీలను మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆరగంటి నాగరాజ్, బీసీ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, అనుమాండ్ల విద్యాసాగర్, పంజాల మధు, కాశెట్టి రాజేష్‌లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**● బీజేపీ నాయకులకు ఢీల్లీలో కొట్లాడే సత్తా లేక గల్లీలో విమర్శలు**

**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** లింగాల ఘనపూర్ మండలం, కళ్లెం గ్రామంలో పీఏసీఎస్, లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, లింగాల ఘనపూర్ మండలం కుందారం గ్రామం పీఏసీఎస్ ఆధ్వర్యంలో, లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామం ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రతీ రైతు చివరి గింజ వరకు కొనడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, రైతులు సరైన తేమశాతంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. బీజేపీ, బీ ఆర్ ఎస్ పార్టీలు విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాయని అవి నమ్మే పరిస్థితిలో ఎవరు లేరన్నారు. బీజేపీ నాయకులకు ఢీల్లీలో రాష్ట్ర అభివృద్ధి గురించి కొట్లాడే సత్తా లేక గల్లీలో విమర్శలు చేస్తున్నారని ఎంపీ డా.కడియం కావ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై పూర్తి విశ్వాసంతో ఉన్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మన నెత్తి మీద 7 లక్షల కోట్ల అప్పు వేశారన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. అందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ నెలలో 42 లక్షల మంది రైతులకు రూ. 31 వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందని ఈ సందర్భంగా తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని మన ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ కోరారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తూ రైతులకు అండగా నిలుస్తుంటే బీఆర్ఎస్, బిజెపి పార్టీలు పోటి పడి విమర్శలు చేస్తున్నాయని, పదేళ్లు రాష్ట్రంలో బీఆర్ ఎస్, కేంద్రంలో ఉన్న బీజేపీ రాష్ట్రనికి చేసిన చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంపై ప్రజలపై బిజెపి నాయకులకు ఏమాత్రం ప్రేమ ఉన్న రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుండి 50 వేల కోట్లు తీసుకొచ్చి అప్పుడు మాట్లాడండి అంటూ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు 2320, సాధారణ వడ్లకు 2300, సన్న వడ్లకు 500 బోనస్ గా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నప్పటికీ బ్యాంకుల వద్ద 25 వేల కోట్లు తీసుకువచ్చి ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులు అండగా ఉంటుందన్నారు. పసలేని, పనిచేయని రాజకీయ పార్టీలు కావాలని పని కట్టుకొని ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి మాటలు నమ్మొద్దని ప్రజలకు తెలియజేశారు. రాజకీయాలకు, గ్రూపులకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. పిఎసిఎస్ చైర్మన్ లు, వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.











## అంతర్జాతీయ కరాటే పోటీలకు వర్ధిని సేన శాస్త్రాల ఎంపిక



**టేకుమట్ల, నవంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంకు చెందిన శాస్త్రాల సరిత తిరుపతి దంపతుల కూతురు శాస్త్రాల సమ్మక్క నర్సయ్యల మాజీ (సర్పంచ్) మనవరాలు వర్ధిని సేన శాస్త్రాల ఈనెల గోవాలో జరిగే అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారు వీరి కుటుంబ వృత్తి రీత్యా జయశంకర్ భూపాలపల్లి లో నివాసము ఉంటూ ఓ ప్రైవేట్ స్కూల్ హన్మకొండ లో 9వ తరగతి చదువుతూ కరాటే పోటీలో రాణిస్తూ మంచిర్యాల ,ఖమ్మం, కరీంనగర్ ,వరంగల్ ,లో నిర్వహించిన కరాటే పోటీల్లో కర్రసాములో ప్రతిభ కనబరిచి ఇప్పటికే ఎన్నో పథకాలు సాధించడం జరిగింది ఈ నెల 7 నుంచి10 వరకు జరిగే 24వ ఫస్కాఅంతర్జాతీయ కరాటే పోటీల్లో 33 దేశాలు పాల్గొంటున్న ఈ అంతర్జాతీయ కరాటే పోటీలకు 14 సంవత్సరాల విభాగం లో వర్ధిని సేన శాస్త్రాల ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు ఆనందిస్తూ దేశం కోసం పేరు తీసుకురావాలని కోరుకుంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ కళాశాల విద్యార్థులు



**చిట్యాల, నవంబర్ 2 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హనుమకొండలో (JNS) జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో అండర్ 17 బాల బాలికలకు నిర్వహించిన ఆటల పోటీలలో బాలుర కబడ్డీ విభాగంలో నాగబెల్లి సిద్ధూ ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ, సాఫ్ట్ బాల్ బాలికల విభాగంలో బొల్లావేణి అనూష ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ విద్యార్థిని విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసాల వెంకటేశ్వర్లు తెలిపారు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల కళాశాల అధ్యాపకులు ధనలక్ష్మి, సమీరా, ఆయేషా, శివప్రసాద్ రాజు, పి ఈటి, జంగ పెల్లి,సమ్మయ్య,ఎండి కలీం పాషా, శ్రీకాంత్, రామ స్వామి, చెబిరుద్దీన్ రాజు, సాగర్ పిల్లలని అభినందించారు

## కార్యకర్త కారు నడిపిన బండి సంజయ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త పుల్లెల రాము కొత్త మహేంద్ర కారును కొనుగోలు చేసినకేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని కరీంనగర్ లోని మహాశక్తి ఆలయ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ కార్యకర్తకు శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా కార్యకర్తను ముందు సీట్లో కూర్చోబెట్టుకొని స్వయంగా కారు నడిపారు. ఈ సంఘటనతో కార్యకర్త పుల్లెల రాము సంతోషం వెలిబుచ్చారు.

## 26 నుండి 75వ భారత రాజ్యాంగ 'డే' ఉత్సవాలు

**గోదావరిఖని:నవంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 26 నుండి డిసెంబర్ 6, బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వరకు 10 రోజులపాటు 75వ భారత రాజ్యాంగ అమలు దశోత్సవాలను నిర్వహించేందుకు సన్నహాలు చేస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం , రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు ప్రకటించారు. ఈ మేరకు శనివారం గోదావరిఖనిలో జరిగిన సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, పెద్దపల్లి జిల్లా కన్వీనర్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ మాట్లాడారు. భారతదేశంలో జరిగిన అనేక క్లిష్ట సమస్యల పరిష్కారాలకి కూడా, భారత రాజ్యాంగమే దిక్సూచి అయిందన్నారు.

## ఘనంగా అలిషా బియాబానీ రఫాయే ఖాద్రి రహ్మతుల్లాహీ 36వ ఉర్సు ఉత్సవాలు



**కరీంనగర్ జిల్లా, నవంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా విణవంక మండలంలో అలిషా బియాబానీ రఫాయే ఖాద్రి రహ్మతుల్లాహీ వారి 36వ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగినది, వారి యొక్క సజ్జదే నసీమ్, ఆంజాద్ ఖాద్రి, బియాబాని, రఫాయే ఖాద్రి, ఖాలిఫాయే గులాం అబ్జల్ బియబానీ ఖుస్రు పాషా, సజ్జాదే నషీన్, ఖాజీపేట వారి ఆధ్వర్యంలో ఉరుసు సందల్ ఘనంగా నిర్వహించడం జరిగినది, ఈ ఉర్సు ఉత్సవాల్లో విణవంక మండలం నుండి ,చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలకు విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ వినతి

**/పెద్దపల్లి:నవంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జెఏసి కోరింది. ఈ మేరకు శనివారం పెద్దపల్లిలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్,పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావును కలసి వినతిపత్రం సమర్పించారు. ఎమ్మెల్యే లకు ఆర్టిజన్లు సమ స్యలను వివరించారు. అర్హులైన వారిని ఆయా విభాగాల్లో భర్తీ చేసి పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, విజయరమణా రావులు విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పెద్దపెల్లి జిల్లా విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ నాయకులు కిషన్ రెడ్డి, ఖలీమ్, ఎల్లయ్య, రఘు,మట్ట రాజు,తిరుపతి తెలిపారు.

## రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



**సుల్తానాబాద్,నవంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీనిజ ఎంపికైందని ప్రిన్సిపాల్ గిరిజ శుక్రవారం తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. నవంబర్ 2వ తేదీ నుండి ఆసిఫాబాద్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో శ్రీనిజ పాల్గొంటుందని పేర్కొన్నారు.

## ప్రధాన రహదారికి మరమ్మత్తులు

**- స్పందించిన పంచాయతీ కార్యదర్శి**



**వేమనపల్లి:నవంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** గత మూడు రోజులుగా కొత్తగూడెం నుండి నీల్వాయి వరకు ప్రధాన రోడ్డు మార్గం చిన్నపాటి వర్షా నికి బురద మయం కావడంతో ఆర్టీసీ బస్సు కానీ ద్విచక్ర వాహ నాలు సైతం వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందని పంచాయతీ కార్య దర్శి స్పందించి తమ సిబ్బందితో,ట్రాక్టర్ సాయంతో మరమ్మ త్తులు చేపించారు.మండల కేంద్రానికి వచ్చే అధికారులు కూడా వాహనాలు వెళ్ళలేక అష్టకష్టాలు పడుతుంటే అత్యవసర సమయంలో అంబులెన్సు రాలేని విధంగా ఉన్న కూడా అర్ అండ్ బి అధికారులు కానీ,రోడ్డు నిర్మాణం గుత్తేదారు కానీ ఎవరు పట్టించు కోకపోవడం లేదని వాహనదారులకు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.శనివారం నీల్వాయి గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ రోడ్డు పరిస్థితిని చూసి ప్రయాణికులు క్రింద పడి అవస్థలు పడుతుంటే చలించిపోయి తమ పరిధి కాకున్నా ప్రజల కోసం బురద ఉన్న చోట మట్టితో చదును చేపించారు.

## డాక్టర్ ఏఎస్ రావు బయోపిక్ సినిమాను, జీవ పరిణామ సిద్ధాంతంపై వ్యాసరచన పోటీల నిర్వహణ



**కాప్రా, నవంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):**పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞానోత్సవాల్లో భాగంగా ఈసీఐఎల్ నారాయణ స్కూల్ లో 2 11 2024 ఉదయం 10 గంటలకు డాక్టర్ ఏ ఎస్ రావు గారి బయోపిక్ సినిమాను మరియు విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి రమేష్ విజ్ఞాన విషయాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. టి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్ రావు గారు ఉన్నతమైన వ్యక్తిత్వం గల వారు అని చెప్పారు. తిండికి కరువైనా, విద్యను అభ్యసించి ఉన్నత చదువులు చదివి విదేశాల్లో సైతం చదివిన డాక్టర్ ఏఎస్ రావు గారు. అక్కడే స్థిరపడకుండా భారతదేశానికి వచ్చి ఎన్నో ఉత్పత్తులకు శ్రీకారం చుట్టారు. ఈసీఐఎల్ ను మన ఏరియాలో నిర్మించి వేలాది మందికి ఉద్యోగాలు, లక్షలాది మందికి ఉపాధి, కోట్లాదిమందికి స్ఫూర్తి ఇచ్చారు అన్నారు. అనేకమంది శాస్త్రవేత్తలు స్వాతంత్ర పోరాట సమయంలో భారతదేశానికి వచ్చి దేశానికి అనేక సేవలు చేశారని చెప్పారు. అటువంటి గొప్ప మహనీయుని జీవితం మనందరం తెలుసుకొని ఆచరణలో ఆయన చెప్పిన నడవడిని ఆచరణలో మనమందరం తీసుకొని పయనించాలని చెప్పారు. నారాయణ స్కూల్లో,ప్రతి సెక్షన్లోనూ నెట్ సౌకర్యం కలిగి ఎల్ఈడి బోర్డులు కలిగి ఉన్నాయి. అన్ని సెక్షన్లోనూ డాక్టర్ ఏఎస్ రావు గారి సినిమాను ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు,సిబ్బంది అందరూ స్ఫూర్తిని పొందారు. టీచర్లు మాట్లాడుతూ డాక్టర్ ఏ ఎస్ రావు గారు పయనించిన తీరు మనందరం ఆదర్శంగా తీసుకొని, చదువును లక్ష్యంగా చేసుకొని విజ్ఞానవంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ శ్రీమన్నారాయణ అందరికీ అభినందనలు తెలియజేశారు. నారాయణ స్కూల్లో జరిగిన తీరు ఎంతో బాగుంది. విద్యార్థుల ప్రతిస్పందన చాలా ప్రోత్సాహకరంగా ఉందని అధ్యక్షులు యాదగిరిరావు అన్నారు. విద్యార్థులకు జీవ పరిణామ సిద్ధాంతం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వారికి నాలుగవ తేదీ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో బహుమతి ప్రధానం ఉంటుందని అధ్యక్షులు యాదగిరిరావు తెలియజేశారు.

## కూడళ్ళ నిర్వహణను పరిశీలించిన సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి...



**కరీంనగర్, నవంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** కూడళ్ళలో లైటింగ్ గాని ఫౌంటైన్ లు గాని ఎందుకు పని చేస్తలేవు అని కాంట్రాక్టర్ మరియు అధికారులతో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇందిరా చౌక్ వద్ద పరిశీలించారు. నిర్వహణ బాధ్యత రెండు సంవత్సరాలు కాంట్రాక్టర్ దే అయినప్పటికీ ఎందుకు ఏవీ పని చేస్తలేవనీ నరేందర్ రెడ్డి కాంట్రాక్టర్ ను అడిగారు. ఇంకా బిల్లు రావలసింది ఉంది అని కాంట్రాక్టర్ పేర్కొనగా అవసరమైన మేరకు అధికారులు పరిశీలిస్తారు కానీ ముందు వెంటనే అన్ని మరమ్మతులు చేపించాలని సుడా చైర్మన్ పేర్కొన్నారు. వారంలోగా మరమ్మతులు చేపించి పని చేసే విధంగా చేస్తానని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు.ఈఈ యాదగిరి,శ్రవణ్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు పెద్దిగారి తిరుపతి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కీర్తి కుమార్,మాసూం ఖాన్,అస్తపురం రమేష్, మారుతి రావు తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ మండలి ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అవకాశం ఇవ్వాలి

**● జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కేసిపెద్ది శ్రీధర్ రాజు**



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, నవంబర్ 02(పీసీడబ్ల్యూన్యూస్):** శనివారం కరీంనగర్ ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో..బిసి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్ కుమార్ తో కలసి మాట్లాడుతూ..రానున్న శాసన మండలి ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అవకాశం ఇవ్వాలని, విద్యార్థులు నిరుద్యోగులు యువత బీసీలకు మొదటి ప్రాధాన్యత మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ విద్యావంతుడైన ప్రసన్న హరికృష్ణకు ఎమ్మెల్సీగా గెలపించాలని కోరారు.ప్రసన్న హరికృష్ణ ప్రొఫెసర్ గా పనిచేస్తు.. తన జీతం నుండి 30శాతం నిరుద్యోగుల కోసం ఖర్చు చేస్తూ.. కోచింగ్ ఇప్పించడన్నారు. ఇలాంటి విద్యావేత్తను చట్టసభల్లోకి పంపిస్తే విద్యార్థి, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని బిసి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్ కుమార్ అన్నారు. విద్యాను వ్యాపారం చేసే వారిని కాకుండా, విద్యాను ప్రసాదించే ప్రసన్న హరికృష్ణ లాంటి వారిని గెలిపించాలన్నారు. నిరుద్యోగుల సమస్యల పై పోరాటం చేస్తూ.. తన అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవికి రాజీనామా చేసి గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బిసి అభ్యర్థి గెలుపునకు నాలుగు ఉమ్మడి జిల్లాల్లో బిసి చైతన్య సమావేశాలు చేసి బిసిలను చైతన్యం చేసి బీసీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తా అన్నారు. శ్రీధర్ రాజు మాట్లాడుతూ...ప్రభుత్వం ఏర్పాటు చేసిన బిసి కమీషన్ కు చట్ట బాధ్యత లేదని, హైకోర్టు తీర్పు అనుగుణంగా డెడికేట్ కమీషన్ ను ఏర్పాటు చేసి బీసీ రిజర్వేషన్ ను ఏర్పాటు చేయలన్నారు. ఈ సమావేశంలో బిసి యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్ కుమార్ తో పాటు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అనిల్ యాదవ్, బిసి విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి దుబ్బాసి ప్రణీత్, పంజాల శివాజీ గౌడ్, సోషల్ మీడియా ఇన్చార్జి సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి యోగా పోటీలను ప్రారంభించిన కలెక్టర్



**కరీంనగర్ టౌన్, నవంబర్ 02(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి యోగాసన పోటీలను శనివారం జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ తో కలిసి ప్రారంభించారు. యోగాసనాలతో శారీరక దృఢత్వమే కాకుండా మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాసనాలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సుధామ ప్రసాద్ తెలంగాణ పర్యటనను విజయవంతం చేయండి

**● సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**



**చిట్యాల, నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీహార్ రాష్ట్ర అర్రా పార్లమెంట్ సభ్యులు పీడిత ప్రజల ప్రజా గొంతుక కామ్రేడ్ సుధామ ప్రసాద్ ఈనెల 6న తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి జిల్లా ఆలేరులో పర్యటిస్తున్నారు కాబట్టి ఆ పర్యటనను పార్టీ కార్యకర్తలు ప్రజలు మేధావులు విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపెల్లి మల్లేష్ కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన ప్రజల వెన్నంటే ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తుందని తెలుపుతున్నాము. అని అన్నారు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ నిరంతరం ప్రజల్లోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్జు మహమ్మద్ రవీందర్ పాల్గొన్నారు.

## లాభార్జనే ధ్యేయంగా పేద ప్రజల రక్తాన్ని జలగల పిలుస్తూ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ వైద్యుడు...

**● సామాజిక కార్యకర్త - గట్టు సాయిరాం**



**జమ్మికుంట, నవంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట పట్టణంలో వాత్సల్య పిల్లల హాస్పిటల్ లో వారం రోజుల క్రితం జరిగిన సంఘటనను ఇప్పటివరకు కూడా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకుండా ఉండటం జమ్మికుంట పట్టణంలో ఒక ప్రశ్నార్థకంగా మారింది దీనిని బట్టి చూస్తే వైద్యాధికారులు వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు కొమ్ము కాస్తున్నారా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ పెట్టి నాణ్యత లేని వైద్యాన్ని అందిస్తూ లాభార్జన ధ్యేయంగా అధిక మొత్తంలో (300) రూపాయల ఓపి ఫీజు తీసుకుంటూ మరియు టెస్టులు, మెడిసిన్స్, రాస్తూ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తు మమ్ములను అడిగే వారు లేరని వ్యవహరిస్తున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై తక్షణమే జిల్లా వైద్యాధికారులు స్పందించి చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.లేనియెడల జిల్లా కలెక్టర్ కి మరియు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నాం.

## ఖబర్దార్ బిఆర్ఎస్ నాయకుల్లారా..: ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, నవంబర్ 02(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: మానకొండూర్ నియోజవర్గ అధికార ప్రతినిధి పాసుల వెంకన్న, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లపై బెజ్జంకి బిఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గన్నేరువరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్ ఆద్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాసుల వెంకన్న అధికారం ఉన్నప్పుడు కూడా ఒక్క రూపాయి ఆశించకుండా పార్టీ కోసం పనిచేసిన వ్యక్తి వెంకన్న అలాంటి వ్యక్తిపై ఆరోపణలు చేయడం. అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని ఆయన హెచ్చరించారు. పాసుల వెంకన్న పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కవ్వంపెల్లి సత్యనారాయణ పై ఎలాంటి ఆరోపణలు చేసిన భౌతిక దాడికి పాల్పడతామని బహిరంగంగా హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కన్వీనర్ లింగంపల్లి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వేదేరే విజేందర్, మహంకాళి మల్లికార్జున్, న్యాత జీవన్,దేశరాజ్ అనిల్, కుమ్మరి సంపత్, న్యాత శ్రీనివాస్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల పెంపు హర్షణీయం

**● ఇకనైనా నాణ్యమైన భోజనం ఇవ్వండి: రవి రాజ్ రాథోడ్**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,నవంబర్ 2(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో హాస్టళ్లు,గురుకుల పాఠశాల విద్యార్థుల మిస్ చార్జీలు పెంచడం హర్షణీయమని అందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ అన్నారు. ఈ మేరకు శనివారం కీసరలోని స్థానిక ఎన్.బి.ఎం.ఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మేస్ చార్జీలు పెంచడం వల్ల రాష్ట్రంలోని 8 లక్షల 50 వేల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకురుతుందన్నారు. కాలేజీ హాస్టల్లకు 1500 నుంచి 2100, గురుకుల హాస్టల్లో 3వ తరగతి నుంచి 7వతరగతి వరకు 950 నుంచి 1330,8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 1100 నుంచి 1540 కి పెంచడంతోపాటు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలన్నారు.అయితే పెంచిన ధరల ప్రకారం విద్యార్థులకు మంచి పౌష్టిక ఆహారం అందించాలన్నారు. అలాగే రాష్ట్రంలోని 295 బిసి కాలేజీ హాస్టళ్లు, 45 ఎస్ టీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, కాలేజీ విద్యార్థులకు నెలకు 500 చొప్పున పాకెట్ మనీ ఇవ్వాలని రవి రాజ్ రాథోడ్ డిమాండ్ చేశారు.

# నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలి

**● డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 02(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేయాలని యువత పోరాటాలకు సన్నాదం కావాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి పిలుపునిచ్చారు. స్థానిక డివైఎఫ్ఐ తిమ్మాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జిల్లా ఉపాధ్యక్షుడు జీ లక్పతి నాయక్ కిరణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి ముఖ్యఅతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రంలో లుథియాన లో 1980లో ఆవిర్భవించిన డివైఎఫ్ఐ నేడు ఒక కోటి 30 లక్షల సభ్యత్వంతో దేశంలోనే యువత పక్షాన పోరాడే ఏకైక సంఘం డివైఎఫ్ఐ అని ఆయన తెలిపారు. భగత్ సింగ్ చేగువేరా లాంటి పోరాట వీరుల స్ఫూర్తితో పని చేస్తున్న సంఘం డివైఎఫ్ఐ అని ఆయన అన్నారు. దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు



భర్తీ చేస్తామని మోడీ ప్రభుత్వం యువతను మోసం చేసిందని ఆయన విమర్శించారు. దేశంలో వివిధ ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువతకు కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి కొత్త ఉద్యోగాల సృష్టించి ఉద్యోగ ఉపాధి కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం నేడు బడా కార్పొరేటర్ శక్తులకు ఉద్యోగ ఉపాధి నోటిఫికేషన్ విడుదల చేయడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కేటాయిస్తామని హామీ ఇచ్చి మాయమాటలు చెప్పి యువతకు నిరాశకు గురి చేసిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా గ్రామం నుండి పట్టణ స్థాయిల వరకు క్రీడా మైదానాలు ఏర్పాటు చేసి నిరుపేద యువతకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో క్రీడలు ఆడే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని ఆయన అన్నారు. గతంలో నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు బ్యాక్లాగ్ పోస్టుల ద్వారా ఉద్యోగాలు భర్తీ చేసేదని ఆయన గుర్తు చేశారు. గత 10 సంవత్సరాల నుండి ప్రభుత్వాలు నిమ్మకు నేరెత్తునట్టు వివరించాయని ఆయన విమర్శించారు. జాబ్ క్యాలెండర్ల ద్వారా ఉద్యోగాలను పారదర్శంగంగా భర్తీ చేసి స్థానికంగా నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాతంగి శంకర్ బుర్ర వంశీ తాళ్ల కిరణ్ కనకం జోసెఫ్ మాతంగి రాజయ్య మాచర్ల ఎల్లా గౌడ్ మాతంగి జన సూర్యా వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై విజ్ఞప్తులను స్వీకరించిన బీసీ కమిషన్

**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 02(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకు బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణలో భాగంగా రాష్ట్ర బీసీ కమిషన్ బృందం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి విజ్ఞప్తులను స్వీకరించింది. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి అభిప్రాయాలు, విజ్ఞప్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో ఆరు జిల్లాల నుండి దరఖాస్తులను స్వీకరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఈనెల 6వ తేదీ నుండి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే ప్రారంభమవుతుందని, సర్వే జరిగేటప్పుడు తమ వివరాలను ఎన్యుమరేటర్లకు అందించాల న్నారు. అదేవిధంగా ఆయా జిల్లాల కలెక్టర్లు బీసీల స్థితిగతుల ఆధారంగా వివిధ అవకాశాల కల్పనకు కృషి చేయాలన్నారు. కొన్ని కులాలు తమ కులం పేర్లను మార్చాలని నివేదించారని, కమిషన్ ఇందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే



లో అన్ని కుటుంబాలు నమోదు అయ్యేటట్టు ఆయా కుల సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టరేట్ లో ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు వచ్చిన బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాల లక్ష్మీ లకు హనుమకొండ, వరంగల్, ములుగు, జనగాం జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, దివాకర, రిజ్వాన్ భాషా షేక్ మొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు. హనుమకొండ కలెక్టరేట్లో సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజాభిప్రాయాలను బీసీ కమిషన్ బృందం దరఖాస్తులను స్వీకరించింది. సుదీర్ఘంగా సాగిన బీసీ కమిషన్ విచారణలో హనుమకొండ, వరంగల్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల నుండి వచ్చిన కుల సంఘాల ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజల నుండి అభ్యర్థనలను స్వీకరించారు. రిజర్వేషన్లు, కులాల స్థితిగతులపై వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ప్రజల నుండి అభ్యర్థనలను వినడంతోపాటు లిఖితపూర్వకంగా అందించిన విజ్ఞప్తులు, దరఖాస్తులను బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, సభ్యులు జయప్రకాశ్, సురేందర్, బాలలక్ష్మీ స్వీకరించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు బీసీ కమిషన్ బృందం వచ్చిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. అర్జీలను బీసీ కమిషన్ బృందానికి సమర్పించేందుకు ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన కుల సంఘాల నాయకులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సహాయక కేంద్రం తోపాటు రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని కలెక్టరేట్ ఆవరణలో అధికారులు ఏర్పాటు చేశారు. ఆయా జిల్లాల వారీగా కేటాయించిన సమయంలో బీసీ కమిషన్ బృందం వివిధ కుల సంఘాల ప్రతినిధులతో పాటు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ విజ్ఞప్తులను అందించి ఆయా కులాలు ఎదుర్కొంటున్న స్థితిగతులను, దామాషా ప్రకారం అందాల్సిన వాటి వివరాలను నివేదించారు. తమ తమ సామాజిక వర్గాల వారీగా సరైన అవకాశాలు, ప్రాతినిధ్యం, రాజకీయాల్లో బీసీలకు దక్కాల్సిన అవకాశాలను కల్పించాలని వివిధ కుల సంఘాల ప్రతినిధులు కమిషన్ ముందు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి. రియాజ్, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ తిట్ల పురాణం మానుకో..

**● రాష్ట్ర రహదారులపై దృష్టి పెట్టు ● విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్**

**రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 02 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో శనివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి రహదారుల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణకు నష్టం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని, ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గదర్శనంలో తాను ఎంపీగా ఉండి, ఎన్నో జాతీయ రహదారులకు ప్రతిపాదనలు చేశామని గుర్తు చేశారు.దుద్దెడ, సిద్దిపేట, సిరిసిల్ల వరకు ఉన్న చివరి దశలో 365 బి జాతీయ రహదారిని, వేములవాడ, చందుర్తి, కథలాపూర్, కోరుట్ల వరకు పొడిగించేలా కేంద్రమంత్రి ప్రతిపాదనలు చేయాలని సూచించారు. దాంతో రెండు జాతీయ రహదారులను అనుసంధానం చేసే విధంగా రహదారి నిర్మాణం జరుగుతుందని, భవిష్యత్ తరాలకు ప్రమాద రహిత రహదారులను అందించిన వారమౌవుతామన్నారు. అలాగే సిరిసిల్ల మున్సిపాలిటీకి రహదారిని తాకకుండా పక్కనుంచి వెళ్లేలా చెయ్యాలన్నారు. సిరిసిల్లలోని మానేరు డ్యాం పై (1.8) కిలోమీటర్ల వంతెనకు గత ప్రభుత్వంలోనే ప్రతిపాదనలు పంపామని, దాని నిర్మాణ పనులు ఆరంభ దశలోనే ఉన్న క్రమంలో మానేరు డ్యాం పై రాజమండ్రి వంతెన మాదిరి రైలు కం రోడ్డు వంతెన నిర్మాణం చేయడానికి కేంద్ర మంత్రి కృషి చేయాలన్నారు.దీంతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గా ఉన్న వేములవాడ మంచి టూరిజం (Tourism spot) మారుతుందన్నారు. వీటి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వం అదనంగా డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ (demand) చేశారు. లేనిపక్షంలో నిర్వాసితులను కదిలించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాస్కాబ్, టెస్కాబ్ చైర్మన్



కొండూరు రవీందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ తోట ఆగయ్య, రాష్ట్ర (TRSV) ప్రెసిడెంట్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ కళ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, బోల్లి రామ్మోహన్, రాఘవరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్స్, బీఆర్ఎస్ మండల్ అధ్యక్షులు, మాజీ జేపీటీసీ లు, మాజీ ఎంపీపీ లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**తొర్రూర్ ప్రతినిధి, నవంబర్ 2(పీసీడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లోని పెద్దవంగర మండల కేంద్రంలో పీఏసిఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు,ధాన్యం కొనుగోలుల్లో అవకతవకలు జరుగుతే కఠిన చర్యలు తీసుకుంటామనిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని,దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు,వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యాఅధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు, రైతులకు ధాన్యాం కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతి రెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, మురళి, గోపాల్, హరి కృష్ణ, శ్రీను, వెంకన్న, శ్యామ్, రాజు యాదవ్, సుధాకర్, సీతారాం, మరియు మండల ముఖ్య నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగాంలోని ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు ప్రతినిధి/నవంబర్ 2(పిసీడబ్ల్యూ న్యూస్):** జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ ల్లో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షణ జరిగిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై దిశ నిర్దేశం కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్‌తో కలిసి పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూఎన్నికల హామీని అమలు చేసేందుకే కుల గణన అనిఈనెల 6 తేదీ నుండి ఇంటింటి సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుందని ప్రతి కుటుంబ సమగ్ర సమాచారం కోసమే సర్వే కార్యక్రమం అని అన్నారు.కులగనన సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలను గుర్తించేందుకే సర్వే కార్యక్రమం అని, కుల గణన సర్వేతో అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరుగుతుంది అని అన్నారు.కుల గణన సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని కులగనన సర్వేకు ప్రజలు సహకరించాలని సర్వేను అధికారులు ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి అని కుల గణన సమగ్ర సర్వే తో సంక్షేమ పథకాల అమలుకు దోహదం పడుతుందని అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, వివిధ మండల బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# ప్రభుత్వం చేపట్టే కులగణనతోనే సామాజిక న్యాయం

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే.. కుల గణనతోనే ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం చేకూరుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం జనగామ మండల కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ, కుల సర్వే పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జనగామ జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం శ్రీహరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేయాలని ఉద్దేశంతో నవంబర్ తేదీలోపు కులగణనను పూర్తి చేయాలనే సంకల్పంతో ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రాహుల్ గాంధీ గతంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జూడో యాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే కులగణను చేపడతామని చెప్పిన వాగ్దానం లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాహుల్ గాంధీ ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కులగణన చేసి తీరుతామన్నారు. ఈ కుల గణనతో ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ కులగణలో 85 వేల మంది సిబ్బందిని వినియోగిస్తున్నామని, 150 ఇండ్లను ఒక డివిజన్ గా ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో 56 అంశాలను ప్రస్తావించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే చేయడానికి ఇంటికి వచ్చిన అధికారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉండి ప్రతి కుటుంబం వద్ద సర్వే వివరాలను వివరించే విధంగా అధికారులకు సహకరించాలన్నారు. ఈ సర్వే పై కొందరు కావాలని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వారి మాటలు ప్రజలు నమ్మొద్దని అన్నారు. కేంద్రంలో బీసీ ప్రధాని ఉన్నప్పటికీ బీసీలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. బిజెపికి బడుగు బలహీన వర్గాలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. కుల గణనకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించిందని అన్నారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తున్నారని తెలిపారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూ ప్రతి నెల వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే 42 లక్షల మంది రైతుల ఖాతాల్లో 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నియంత పోకడలతో రాష్ట్రాన్ని దోచుకున్నారని, ఈ దోపిడి కారణంగానే కల్వకుంట్ల కవిత జైలు పాలయ్యారని విమర్శించారు. కేటీఆర్ నేను ఒక్కడినే నిజాయితీపరుడిని అన్నట్ట మాట్లాడుతున్నారని, 2014 ఎన్నికల అఫిడవిట్ లో కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు 2023 అఫిడవిట్ లో పదేళ్లలో వేలకోట్ల ఆస్తుల ఏలా పెరిగేయో చెప్పాలని డిమాండ్ చేశారు. పదవుల కోసం బిజెపి నాయకులు పగటి కలలు కంటూ ఒకరిపై ఒకరు పోటీపడి మీడియా సమావేశాలు ఏర్పాటు చేసుకుంటున్నారని, ఏ ఒక్కరోజు బిజెపి నాయకులు అందరూ కలిసికట్టుగా మీడియా సమావేశం ఏర్పాటు చేయలేదని ఎద్దేవా చేసారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బిజెపి నాయకులు నరేంద్ర మోడీని ఒప్పించి రాష్ట్ర అభివృద్ధికి రూ. 50వేల కోట్ల రూపాయలను గ్రాంట్ గా తీసుకొచ్చి అప్పుడు తెలంగాణ ప్రజల ముందు మాట్లాడాలని అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ప్రజలందరికీ సమన్యాయం జరగాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం కుల గణనను చేపట్టిందన్నారు. ఈనెల 6 నుంచి జరగనున్న సమగ్ర కుల గణనలో రాష్ట్ర ప్రజలందరూ భాగ స్వాములు కావాలని ఎంపీ కోరారు. భవిష్యత్తులో అన్ని పథకాలకు ఈసర్వే మెగా హెల్త్ చెకప్ లాగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ సర్వే ఆధారంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. తెలంగాణను రోల్ మోడల్ గా చేసుకొని సమగ్ర కుటుంబ సర్వేను దేశవ్యాప్తంగా చేయాలనేది రాహుల్ గారి ధ్యేయం అన్నారు. ఈ సర్వేలపై కొందరు అసత్యాలు ప్రచారాలు చేస్తున్నారని ఆ మాటలు నమ్మొద్దన్నారు. బిజెపి పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోని కేంద్ర బిజెపి, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరణ చేస్తూ.. ఆదాని అంబానీలకే పెద్ద పీట వేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ కచ్చితంగా ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీని పటిష్టం చేసే బాధ్యత మన అందరి పైన ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల్లో స్థితిగతులను ప్రభుత్వానికి నివేదిస్తాం

- బిసి కమిషన్ సభ్యులతో కలిసి బాలికల వసతి గృహ తనిఖీ...
- హాస్టల్లో వసతుల కల్పనపై కలెక్టర్‌ను అభినందించిన చైర్మెన్
- బీసీ కమిషన్ చైర్మన్ జీ. నిరంజన్




**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్లో స్థితి గతులను ప్రభుత్వానికి నివేదిస్తామని బీసీ కమిషన్ చైర్మన్ జీ.నిరంజన్ అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పరిధి బాల సముద్రం లోగల బీసీ బాలికల వసతి గృహాన్ని కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు లు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి విద్యార్థినులతో మాట్లాడి అందిస్తున్న సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన తరగతుల వారి ఆర్థిక స్థితిగతులను అధ్యయనం చేయడం కోసం కలెక్టరేట్ లో చేపట్టిన అభిప్రాయ సేకరణలో వసతి గృహాల్లో అందిస్తున్న వసతులపై అనేకమంది అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆకస్మికంగా హాస్టల్ ను తనిఖీ చేయడం జరిగిందని బీసీల ఆర్థిక సామాజిక స్థితు గతులను అధ్యయనం చేయడం కోసం ప్రభుత్వం ఈనెల 6 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర సర్వే నిర్వహించడం జరుగుతుందని విద్యార్థినులు ఇట్టి సర్వేపై వారి తల్లిదండ్రులలో అవగాహన కల్పించి వారు ఎక్కడ విద్యను అభ్యసిస్తున్నారు వంటి అంశాల పూర్తి సమాచారాన్ని నమోదు చేసేలా తల్లిదండ్రులకు తెలి యజేయాలని ప్రభుత్వం హాస్టల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌక ర్యాలను అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఐఏఎస్ ఐపీఎస్ డాక్టర్లుగా ఎదగాలని చైర్మన్ ఆశాభావం వ్యక్తం చేశారు. సంక్షేమ వసతి గృహంలోని వంటశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన క్రమం లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ కు తెలియజేయగానే వెంటనే స్పందించి విద్యార్థినుల సౌకర్యార్థం మరుగుదొడ్లు నిర్మించారని వసతి గృహ సంక్షేమ అధికారి తెలి యజేయగా చైర్మన్ సభ్యులు కలెక్టర్‌ను ప్రత్యేకం గా అభినందించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ప్రత్యేక అధికారి సతీష్ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్ జిల్లా సంక్షేమ అధికారి రాంరెడ్డి వరంగల్ ఆర్డీవో శ్రీపాల్ రెడ్డి వసతి గృహ సంక్షేమ అధికారి రజిత తదితరులు పాల్గొన్నారు.

# 5న జరిగే ఆటో కార్మికుల నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆటో కార్మికుల పట్ల ప్రభుత్వం తీరును నిరసిస్తూ.. ఈనెల 5న జరిగే కార్మికుల మహా ధర్నా ను విజయవంతం చేయాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారంమాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రోజున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆటో కార్మికుల మహా ధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణానికి తాము వ్యతిరేకం కాదు అని, అయితే రాష్ట్రంలో ఉన్న ఆటో కార్మికుల జీవితాలు ఛిద్రం అయ్యాయని అన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పధం తో ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఆటో కార్మికులకు నెలకు రూ 12 వేల భృతి ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల కోసం కార్మిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు సాయంగా రూ 25 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5 న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, ఆటో యూనియన్ నాయకులు సంజీవ, బాబు, జయరాం, స్వామి, కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి, వెంకన్న, రమేష్, దేవేందర్, సాయిలు, శివ, తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్‌ను కలిసిన సూర సమ్మయ్య...



**కమాన్‌పూర్,నవంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల పెద్దపల్లి గ్రంథాలయ చైర్మన్ గా నియమితులైన అన్నయ్య గౌడ్ వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి, ఘనంగా సన్మానించిన సూర సమ్మయ్య, ఈ కార్యక్రమంలో కొలిపాక సుజాత కౌన్సిలర్, లావణ్య- నాగరాజు జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ ఉప-అధ్యక్షురాలు,పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తలారి శంకర్,వేల్పుల రాజ్ కుమార్,మంచినీళ్ల భాస్కర్,డాక్టర్ తిరుపతి,చిలగని రాజేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంతరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**మంథని,నవంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ సిఎం ఇటీవల రెసిడెన్షియల్ పాఠశాలలు మరియు కళాశాలలో విద్యను అందిస్తున్నా విద్యార్థిని,విద్యార్థులకు సంబంధించి డైట్ అండ్ కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల బాలికలు మంథని లో సిఎం రేవంతరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో కళాశాల ఇంచార్జి,ప్రిన్సిపాల్ టి.శ్రీలత,అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినులు పాల్గొని సిఎం కి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీటెక్ విద్యార్థినికి సొంత ఖర్చుతో లాప్టాప్ కొనిచ్చిన రాయల



**ఖమ్మం,నవంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** చింతకాని మండల కేంద్రము లో పాతర్లపాడు గ్రామానికి చెందిన బొర్రా కావేరి బీటెక్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థినికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లాప్టాప్ అందించారు.కావేరి తల్లిదండ్రులు కూలీ పనులు చేస్తూ తమ కుమార్తెను చదివిస్తున్నారు.విద్యార్థినికి లాప్టాప్ అవసరం కావడం తో రాయల దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించిన ఆయన విద్యార్థినికిఅందించారు.బీటెక్ పూర్తి చేసి మంచి కంపెనీలో ఉద్యోగం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేసిన ఎంపీ



**దుగ్నెపల్లి,నవంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** చెన్నూర్ మండలంలోని దుగ్నెపల్లి గ్రామంలో శుక్రవారం గోదావరిలో స్నానానికి వెళ్లి ఇద్దరు విద్యార్థులు కొండా ఆశ్విత్, దాసరి సాయి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ...అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేసిన వంశీ కృష్ణ...దుగ్నేపల్లె గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త మల్లేష్ మాతృమూర్తి ఇటీవలే ఆనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ వంశీ కృష్ణ...గోదావరిలో ప్రమాదవశాత్తు మునిగి చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన ఎంపీ వంశీ కృష్ణ.. పాల్గొన్న స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో గుట్టుగా గుట్కా, అంబర్, గంజాయి దందా..!

- విచ్చలవిడిగా అమ్మకాలు
- అక్రమార్కులు ఆడింది ఆట
- కోట్లలో సాగుతున్న వ్యాపారం

**పరకాల, నవంబర్ 2 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాలలో మత్తు పదార్థాలు, గుట్కా అంబర్, గంజాయి సేవించి యువత పెడదారిన పడుతున్నారని, దీనిపై ఎక్సైజ్ అధికారులు, పోలీసులు తక్షణ చర్య తీసుకుని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గొట్టే అజయ్ ఒక ప్రకటనలో అధికారులను కోరారు. ఈ విషయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, సిఐ క్రాంతికుమార్ ప్రత్యేక చొరవ చూపాలని అజయ్ కోరారు.

## పరకాల పలు ప్రాంతాల్లో యదేచ్ఛంగా అమ్మకాలు..!

నిషేధిత పొగాకు ఉత్పత్తులు గుట్టుచప్పుడు కాకుండా జిల్లాలోని ప్రతిపల్లెకూ చేరుతున్నాయి. దందా చేసేవారు రూ.లక్షల్లో సంపాదిస్తుంటే.. వీటికి అలవాటైన వారు ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు. పొరుగు జిల్లాల నుంచి విచ్చలవిడిగా సరఫరా అవుతున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.నిషేధిత పొగాకు ఉత్పత్తులు గుట్టుచప్పుడు కాకుండా జిల్లాలోని ప్రతిపల్లెకూ చేరుతున్నాయి. దందా చేసేవారు రూ.లక్షల్లో సంపాదిస్తుంటే.. వీటికి అలవాటైన వారు ఆరోగ్య సమస్యలు కొనితెచ్చుకుంటున్నారు. పొరుగు జిల్లాల నుంచి విచ్చలవిడిగా సరఫరా అవుతున్నా సంబంధిత శాఖల



అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అనుమానం వ్యక్తం



చేస్తున్నారు.గుట్కా వ్యాపారం కోట్లలో సాగుతోంది. ఎన్నిసార్లు దొరికినా కొందరి తీరు మారడం లేదు. కొందరు బడావ్యాపారులు ఈ దందానే తమ జీవనోపాధిగా మార్చుకున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. అధికారులు మాత్రం ప్రధాన సూత్రధారులను కాకుండా వీరి నుంచి కొనుగోలు చేసేవారినే పట్టుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.గుట్కా, అంబర్ పాన్, మసాలాలను సరఫరా చేసే వారితోపాటు అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి. దీనివల్ల క్యాన్సర్ వచ్చే అవకాశముంది. అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని రవాణాకు అడ్డుకట్ట వేసి, యువత సరైన మార్గంలో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గొట్టే అజయ్ ప్రభుత్వాన్ని, అధికారులను ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# రాష్ట్ర చరిత్రలో కుల గణన ఒక సువర్ణ అధ్యయనం..

- పార్టీలకు అతీతంగా, ప్రాంతాలకు అతీతంగా కుల గణన నిర్వహించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- ప్రజా అభ్యున్నతి, అభివృద్ధి, అన్ని కులాల సమూచిత స్థానం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అభిలాష...
- దొంగ యూట్యూబ్ ఛానెల్స్ పెట్టి ప్రజలను మభ్య పెట్టె ప్రయత్నం చేస్తున్నారు!
- రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సమూచిత స్థానం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశ, రాష్ట్ర చరిత్రలో కుల గణన ప్రభుత్వం చేపట్టడం ఒక నూతన అధ్యయనమని, కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కుల గణన ప్రక్రియ ముఖ్యమంత్రి, మంత్రుల, పార్టీ అధ్యక్షుల నాయత్వములో జరగనున్నదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున హనుమకొండ డీసీసీ భవన్ లో ఏఐసీసీ



ఆదేశాలనుసరం, టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన జరిగిన కుల గణన సర్వే పై అవగాహన విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ రియాజ్ తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ తీసుకొని ఒక మహోన్నత కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవన, వైవిద్య అంశాలను సర్వే ద్వారా తీసుకుని అందరికీ లబ్ది చేకురే విధంగా కార్యాచరణ ముందుకు సాగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూ సంస్కరణ చట్టం, ఎంజీన్ఆర్ఇజిఎస్ చట్టం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకు వచ్చింది. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికి సామజిక,ఆర్థిక ప్రయోజనాలు సమాకుర్చాలానే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ల నాయకత్వములో మరింత పటిష్టం చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గత పదేళ్లలో కుల గణన చేయలేక,కుటుంబ సర్వే నిర్వహించుకుని



తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారు. గత పదేళ్లలో ఒక్క పరీక్ష నిర్వహించలేదు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పరీక్షలు నిర్వహిస్తే అగ్రవర్ణలకు లబ్ది చేకూరుతుందని తప్పుడు ప్రచారం చేశారు. చాలా రాజకీయ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు బీసీలకు 52% శాతం కావాలని మాట్లాడిన ఇటీవలే నిర్వహించిన అన్ని పరీక్షల ఫలితాల్లో 57%శాతం బీసీ లకు రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా అన్ని వర్గాల ప్రజలకు, అన్నికులాలను సమదృష్టితో పరిపాలిస్తుంది. పదేళ్ల బీజేపీ ప్రభుత్వంలో 2021లో జరగాల్సిన కులగణన ఇంత వరకు నిర్వహించిలేదు. పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒత్తిడి తో 2025లో కుల, జన గణన ఉంటుందని పలికారు. రాజ్యాంగన్ని నిర్వీర్యం చేసే ప్రక్రియలో బీజేపీ ప్రభుత్వం ముందుకు వెళ్లే ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అడ్డుకట్ట వేసింది. ఈ సమావేశంలో జిల్లా ప్రముక విశ్లేషకులు,బీసీ కుల నాయకులు, పెద్దలు వారి సూచనలు సలహాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కురపాటి వెంకట నారాయణ, కేయు, ఈసీ మెంబర్ పుల్లూరి సుధాకర్, తిరుణహరి శేషు ప్రజా ప్రతినిధులు,బీసీ సంఘాల అధ్యక్షులు, నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్లు ఖరారు చేశాకే ఎన్నికలు

- మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ సూచన

**హైదరాబాద్,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** బిసి రిజర్వేషన్లు ఖరారు అయ్యాకనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని మాజీమంత్రి శ్రీనివాస గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్లపై చట్టం చేస్తే సహకరిస్తామన్నారు. చట్టం లేకుండా రిజర్వేషన్లు పెరగవని పేర్కొన్నారు. బిహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్ల పెంపును కోర్టులు కొట్టేశాయని గుర్తుచేశారు. ప్లానింగ్ కమిషన్, బీసీ కమిషన్‌పై ప్రభుత్వం 2 జీవోలు మాత్రమే ఇచ్చిందని మాజీ మంత్రి, భారాస నేత శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'బీసీ కమిషన్ జిల్లాలకు పోతే ఎవరూ పట్టించుకోవడం లేదు. కమిషన్‌ను అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. దాన్ని నెరవేర్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి. ఈ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు.




# తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధిగా పొరండ్ల ప్రవీణ్ నియామకం



**గోదావరిఖని,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా నూతన కార్యవర్గం లోకి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు సమాజ సేవలో ముందుండి నడిపించే సేవా గుణం కలిగిన హరిహర పుత్ర ఇన్ఫ్రా డెవలపర్స్ ఛైర్మన్ మరియు V5 న్యూస్ తెలంగాణ స్టేట్ కరెస్పాండెంట్ గౌ శ్రీ పొరండ్ల ప్రవీణ్ ని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాపోలు వీర మోహన్ ఆదేశం మేరకు తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధి గా నియమిస్తూ ఉత్తర్వులు జారిచేసారు.

# చిన్నారులను ఆశీర్వదించిన దుద్దిళ్ల శ్రీను బాబు..



**రామగిరి,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** రామగిరి మండలంలో చిన్నారుల నామకరణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న దుద్దిళ్ల శ్రీను బాబు చిన్నారులను ఆశీర్వదించిన శ్రీను బాబు శనివారం రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీ లో కమాన్ పూర్ మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ జబ్బార్ ఖాన్ మనవరాలి నామకరణ మహోత్సవ కార్యక్రమములో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన దుద్దిళ్ల శ్రీను బాబు. ఈ కార్యక్రమం లో రామగిరి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీను బాబు...



**రామగిరి,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** శనివారం రామగిరి మండలంలోని రామయ్యపల్లి గ్రామములో కన్నూరి ఆశాలు,కన్నూరి సమ్మయ్య, దేవునురి విజయ్ అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రప టానికి పూల మాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యుల ను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపిన శ్రీను బాబు

# కరీంనగర్ రిజినల్ స్పోర్ట్స్ స్కూల్‌ను ఇంటర్మీడియట్ వరకు ఏర్పాటు చేయలని వినతి



**కోరుట్ల,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న యోగ పోటీలకు ము ఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ కలెక్టర్ ప్రమీల సత్పతి రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ ప్రస్తుతం పదవ తరగతి వరకు మాత్రమే ఉండటం వలన భవిష్యత్తులో స్పోర్ట్స్ స్కూ ల్లో చదువుతున్న పిల్లలకు ఇబ్బం దులు ఏర్పడే అవకాశం ఉన్నం దున కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్. తల్లిదండ్రులు కలెక్టర్ ని కలిసి కరీంనగర్ రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ ను ఇంటర్మీడియట్ వరకుఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.గోరుమంతుల సురేందర్, పోలాస రమేష్, నాయి శెట్టి రఘు, నాయిశెట్టి జై కిసాన్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



**కోరుట్ల,నవంబర్ 2 (పీసీడబ్ల్యూ న్యూస్):**మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో మల్లా పూర్ మండలనికి సంబందించిన 1,192,500 పదకొండు లక్షల లక్షల తొంభై రెండువేళ ఐదు వందల రూపాయల విలువగల 41 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదా రులకు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వ కుంట్ల సంజయ్ఈ కార్యక్రమంలో వారితోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.